From UTI monopoly and assured returns to SIP boom

How the continuing reforms in the MF space have created an over ₹82 trillion powerhouse

35 years of liberalisation

SANJAY KUMAR SINGH, ABHISHEK KUMAR & KARTHIK JEROME
New Delhi & Mumbai, 5 August

"It was a state monopoly with a government guarantee attached," Dhirendra Kumar, founder of Value Research, says about the mutual fund (MF) industry that existed before the economic liberalisation of 1991.

The Indian MF industry was the staid preserve of state-backed institutions offering assured-return schemes. The Unit Trust of India (UTI) dominated the market for more than two decades before 1991. Later, public-sector institutions such as State Bank of India, Life Insurance Corporation of India, General Insurance Corporation of India, Canara Bank, Punjab National Bank, and Bank of India set up their own MF arms.

"Investors did not choose between fund houses but between government agencies," says Kumar.

Equity investing had not taken root back then. Most Indian investors preferred fixed deposits and valued certainty of return more than market-linked outcomes.

UTI designed products for such investors. Unit Scheme (US)-64 was among the biggest of that period. "Investors perceived US-64 as a slightly better fixed deposit that was safer than stocks and more rewarding than post office schemes," says Kumar.

All of that changed, when the reforms of 1991 transformed the premise on which the Indian economy operated. It created a market environment that made the transformation of MFs possible.

Cut to June 2026, and that ecosystem has evolved into a thriving marketplace that manages assets worth ₹82.2 trillion, with about 105 million active systematic investment plan (SIP) accounts that garnered ₹31,781 crore, according to the Association of Mutual Funds in India (Amfi).

Today's regulated, transparent and market-linked investment ecosystem is the outcome of a steady stream of regulatory reforms, technology adoption that has provided the plumbing for digital access, and the gradual spread of an equity-investing culture across the country.

TODAY'S REGULATED INVESTMENT ECOSYSTEM IS THE OUTCOME OF A STEADY STREAM OF REFORMS THAT HAS PROVIDED THE PLUMBING FOR THE GRADUAL SPREAD OF AN EQUITY-INVESTING CULTURE ACROSS INDIA

Reforms triggered changes

One of the big triggers for the overhaul of the stock markets was the Harshad Mehta scam, which came to light in April-May 1992. Mehta and collaborators had artificially inflated stock prices using bank receipts. When the scam came to light, it triggered a big crash in the market and pushed the government to bring in some much needed regulations and to open it up to a broader public to ensure better price discovery.

Around that time, the Securities and Exchange Board of India (Sebi) was given statutory status. After that event, the National Stock Exchange (NSE) was launched by 1994; the National Securities Depository Limited (NSDL) commenced operations in November 1996; and stocks were dematerialised.

These measures together changed the operating environment for MFs.

"Physical transfer of shares was a problem for institutional players such as MFs," says Sivasubramanian K N, retired chief investment officer (equity), Franklin Templeton Asset Management. "Sebi's establishment, NSE's creation and dematerialisation of shares were all linked to the reforms that followed the scam," he adds.

Sebi sets the rules

The first set of Sebi MF regulations was notified in 1993. These were revised and replaced by the more comprehensive Sebi (Mutual Funds) Regulations of 1996.

"These regulations established the trust structure, separated the trustee and the asset management company (AMC), and introduced the requirement for a custodian and a minimum net worth for sponsors," says Kumar.

Sebi insisted on the publication of daily net asset value (NAV) and regular portfolio disclosures. "This made MF investments visible and enabled comparison between schemes," says Kumar.

Enter private players

The 1993 Sebi mutual fund regulations allowed private-sector entities to set up MFs. Madras (now Chennai)-based Kothari Pioneer launched India's first private-sector open-ended fund in November 1993.

"Private players introduced professional fund management as a product differentiator," says Kumar.

Early private-sector entrants found it difficult to sell market-linked products. "Selling equity funds was difficult. The main issue was explaining the product," recalls Sivasubramanian. Investors were used to fixed deposits that provided certainty of return. "They had to understand products that were marked-to-market on a daily basis," he adds.

The first adopters were people who already invested in stocks. "It was only after MFs established five- and 10-year performance history that investors could understand the behaviour of this product," says Sivasubramanian.

Analysts, too, struggled to evaluate fund performance in the early years. NAVs, when available, often appeared in newspapers a day late. Fund houses did not publish portfolios in the early 1990s. "They lacked proper data infrastructure for NAVs and portfolios in the early 1990s," says Kumar.

A relationship manager at a public-sector undertaking fund once asked Kumar why anyone would want to know what the fund owned. "Independent research separate from the sales chain was not part of the industry's vocabulary then," says Kumar.

Distribution challenge

UTI had a presence even in the hinterland. Private MFs initially concentrated on the metros and a few states in south and west India, where most banking deposits were concentrated.

Convincing banks and other distributors to distribute private fund houses' schemes took time. "Fund performance eventually forced them to take MFs seriously," says Sivasubramanian.

Then, on July 2, 2001, UTI suspended both sales and repurchases of US-64 units for six months to stem relentless redemptions.

The crisis exposed the risks of opaque structures. US-64 did not have an NAV for its units. "Its sale and repurchase prices were determined administratively over the years. These administered prices had no connection with the intrinsic value of the units," says M Damodaran, chairperson, Excellence Enablers, and former chairman, Sebi, UTI and IDBI.

Large institutional investors entered the scheme towards the latter part of the 1980s. "Their participation contributed to volatility and the continuing imbalance," says Damodaran.

The crisis sparked deep concern among unit holders about liquidity, safety and assurance of returns.

UTI split the portfolio of US-64 into one part that became NAV-based and another that could not. The NAV-based part came within Sebi's remit.

"UTI addressed the non-NAV-based portion of US-64 and the monthly income plans (MIPs) by issuing tax-free bonds to investors. The government guarantee did not have to be invoked," says Damodaran, who became chairman of UTI in July 2001 and played a major role in managing the crisis and restructuring the organisation.

No-load reform to curb mis-selling

Another big change came when Sebi abolished entry load, the fee paid when buying into an MF, in August 2009 to address the distortion in distribution caused by it.

"Switching from one product to another merely to earn higher commissions is now largely a thing of the past," adds D P Singh, deputy managing director (MD) and joint chief executive officer (CEO), SBI Mutual Fund.

Then in October 2018, Sebi asked asset management companies (AMCs) to move to a trail-based distributor commission, or a yearly fee, to curb mis-selling.

One change that helped reduce the cost for investors putting in their money directly (without using a distributor) was Sebi's September 2012 circular that created a separate category of direct plans carrying lower expense ratios.

Together, these and similar measures pushed the industry into a high-growth phase from 2014. "By then several funds had accumulated more than two decades of track record," says Navneet Munot, MD and CEO of HDFC AMC. Some other factors helped too: Transparency in disclosures and product communication; technology and digital public infrastructure that enabled onboarding at scale; and investor education.

The demonetisation of currency in 2016 also aided the MF industry's growth by pushing cash savings into the formal banking system.

SIPs become mainstream

Among the big measures that helped boost investor awareness was Amfi's Mutual Funds Sahi Hai campaign, which was launched in March 2017.

"It normalised conversations around market risk and turned SIPs into a household term," says Venkat Nageswar Chalasani, CEO, Amfi. The campaign catalysed retail applications from Tier-II and Tier-III cities and rural areas, and created a sticky and resilient investor base.

The campaign worked because it used simple everyday analogies to explain MFs. "It addressed the belief that the stock market was too volatile and risky for household savings. It showed that investors could start with as little as ₹500 a month. It also aligned SIPs with goals such as education, buying a home and retirement," says Chalasani.

Around that time, MF schemes were also recategorised, limiting each AMC to one scheme per category. Investors could compare schemes within clearer categories instead of navigating overlapping products.

In October 2018, Sebi introduced changes to the total expense ratio (TER) to make the cost structure of MFs transparent. The measure aimed to ensure that fund houses passed on the benefits of scale to investors.

Post-Covid growth

By the time the pandemic hit, the reforms had created the conditions for a big jump in MF investments, and a huge wave of new investors and money that flooded the markets. "Lockdowns left families with extra savings. Low interest rates on traditional investment options pushed younger investors towards MFs," says Chalasani. He adds that the widespread use of smartphones, online know-your-customer verification, and easy-to-use investment apps transformed investing.

Since then, investor risk appetite has risen and the equity culture has spread even to smaller towns. Investors increasingly prefer market-linked financial assets over traditional physical assets such as gold or real estate. "Post-Covid investors view MFs as a core component of everyday household financial planning," says Chalasani.

Growth has been strong. However, MF penetration in India remains low compared to developed global markets. That is something the industry is looking to change. "Now that the ecosystem is developing, penetration is likely to improve further," says an optimistic Singh.

One of Sebi's far-reaching changes was asking AMCs to publish the daily net asset value, helping investors compare performance between schemes PHOTO: REUTERS

From strength to strength

AUM (₹ trillion)



Bulking up



Note: For 2026, data has been provided till June; Source: Amfi

ఆయుష్మాన్ భారత్‌లో ఉద్యోగాల పేరుతో మోసంపై సీఐడీ ఆరా

అమరావతి, ఆంధ్రప్రభ: ఆయుష్మాన్ భారత్‌లో ఉద్యోగాల పేరుతో ఓ కేటుగాడు మోసం చేసిన వైనంపై సీఐడీ విచారణ ప్రారంభించింది. ఇందులో భాగంగా ఏపీఐఐసీ భవనంలోని ఆయుష్ కార్యాలయంలో ఇతర వైద్య విభాగాలకు సీఐడీ విభాగానికి చెందిన ఇద్దరు ఎస్ఐలు బుధవారం వెళ్లారు. సంబంధిత అధికారుల వివరాలు సేకరించారు. నోటిఫికేషన్‌లో పేర్కొన్న ఉద్యోగాల సమాచారాన్ని అది సామాజిక మాధ్యమాల్లో విస్తృతమైన లింకు ఆరా తీశారు. అధిక అభ్యర్థుల నుంచి ఫిర్యాదు తీసుకోవాలని సంబంధిత అధికారులను పోలీసులు సూచించారు. వారి నుంచి ఫిర్యాదు అందిన వెంటనే దర్యాప్తు ప్రారంభిస్తామని సూచించారు. ఇదిలా ఉండగా ఉద్యోగాల పేరుతో పదుల సంఖ్యలో మోసం చేసిన కేటుగాడి వివరాలు పోలీసులు ఇప్పటికే తెలుసుకున్నట్లు సమాచారం.

బీఎల్‌వోలకు రూ.35.26 కోట్లు విడుదల

● గౌరవ వేతనాల చెల్లింపునకు ప్రభుత్వం ఉత్తర్వులు

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు), బీఎల్‌వో సూపర్‌వైజర్లకు గౌరవ వేతనాల చెల్లింపునకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35.26 కోట్లు విడుదల చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ బుధవారం జీవో జారీ చేసింది. ఉత్తర్వుల ప్రకారం, అక్టోబర్ 2025 నుంచి ఏప్రిల్ 2026 వరకు ఎన్నికల విధులు నిర్వహించిన ప్రతి బీఎల్‌వోకు రూ.7,000 గౌరవ వేతనం చెల్లించనున్నారు. అలాగే జూలై 2021 నుంచి డిసెంబర్ 2021 వరకు విధులు నిర్వర్తించిన ప్రతి బీఎల్‌వో సూపర్‌వైజర్‌కు రూ.6,000 చొప్పున గౌరవ వేతనం చెల్లించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. విడుదల చేసిన నిధులను జిల్లాల వారీగా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు కేటాయించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సంబంధిత బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్‌వైజర్లకు గౌరవ వేతనాలను వెంటనే చెల్లించాలని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. నిధుల వినియోగ వివరాలను వ్యయం అనంతరం తక్షణమే ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. అలాగే, మంజూరైన నిధుల మేరకు బిల్లులను ఆడిట్ చేసి చెల్లింపులు చేపట్టాలని జిల్లా ట్రెజరీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఉత్తర్వులకు ఆర్థిక శాఖ ఇప్పటికే ఆమోదం తెలిపినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

పెన్నా సిమెంట్స్ లీజులు అంబుజాకు!

● విలీనం నేపథ్యంలో పేరు మార్పునకు ప్రభుత్వం అనుమతి

అమరావతి, ఆంధ్రప్రభ: పెన్నా సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ పేరుతో ఉన్న సున్నపురాయి మైనింగ్ లీజును అంబుజా సిమెంట్స్ లిమిటెడ్ పేరుతో కొనసాగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. ఈ మేరకు మైనింగ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎంకే మీనా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురం జిల్లా యాడికి మండలం గుడిపాడు గ్రామంలోని 40.816 హెక్టార్ల విస్తీర్ణంలో సున్నపురాయి తవ్వకాలకు పెన్నా సిమెంట్ ఇండస్ట్రీస్‌కు గతంలో 50 ఏళ్ల కాలానికి మైనింగ్ లీజు మంజూరైంది. సంస్థల విలీనానికి సంబంధించి అహ్మదాబాద్ ఎన్‌సీఎల్‌టీ డివిజన్ బెంచ్ మార్చి 30న ఆమోదం తెలిపింది. దీంతో పెన్నా సిమెంట్ ఇండస్ట్రీస్ పేరును అంబుజా సిమెంట్స్ లిమిటెడ్‌గా మార్చేందుకు ప్రభుత్వం అనుమతించింది. అయితే పాత సంస్థకు సంబంధించిన అన్ని బాధ్యతలు, బకాయిలు కొత్త సంస్థకు బదిలీ అవుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. తదుపరి చర్యలు చేపట్టాలని గనుల శాఖ డైరెక్టర్‌ను ఆదేశించింది.

సమగ్ర శిక్ష ఉద్యోగుల జీతాలు, డైట్ చార్జీలకు
రూ.137.9 కోట్లు విడుదల

అమరావతి, ఆంధ్రప్రభ: సమగ్ర శిక్ష పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందితో పాటు వివిధ కేడర్ల సిబ్బంది, ఉపాధ్యాయుల జూన్, జూలై నెలల వేతనాలతో పాటు డైట్ చార్జీలు విడుదలయ్యాయి. ఈమేరకు రూ. 137.98 కోట్లు నిధులను విడుదల చేసినట్లు సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ నిధులను వెంటనే ఉద్యోగుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

నల్లమలలో పెద్దపులి గోర్లు కలకలం

● అక్రమంగా వాహనంలో తరలిస్తున్న ఆరు పులి గోర్లు స్వాధీనం?
● వన్యప్రాణుల అక్రమ రవాణాపై ఫారెస్ట్ అధికారుల డేగ కన్ను?
● ఒకరిని అదుపులోకి తీసుకున్న ఫారెస్ట్ అధికారులు
● టైగర్ ప్రాజెక్ట్ డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అప్పోవ్



నంద్యాల ప్రతినిధి, ఆంధ్రప్రభ: నల్లమల్ల అటవీ ప్రాంతంలోని ఆత్మకూరు వన్యపాణి అటవీ డివిజన్ పరిధిలో పెద్దపులి గోర్లు దొరకటం అటవీశాఖ అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపాటుకు గురయ్యారు. నంద్యాల జిల్లా పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉన్న ఆత్మకూరులో 6 పులి గోర్లు స్వాధీనం చేసుకోవటం జరిగిందని అటవీశాఖ వన్యప్రాణి డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అప్పోవ్ బుధవారం తెలిపారు. నల్లమల అటవీ ప్రాంతంలో అంతరించిపోతున్న వన్యప్రాణుల జాబితాలో ఉన్న పెద్దపులికి సంబంధించిన ఆరు గోర్లు ఒక వ్యక్తి వాహనంలో లభించడం విశేషం. ఈ ఘటనపై అటవీశాఖ అధికారులు ఒకరిని అదుపులోకి తీసుకుని అతని వాహనంలో లభించిన ఆరు పులి గోర్లను స్వాధీనం చేసుకున్నారు.కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అప్పోవ్ తెలిపారు. ఇటీవల కాలంలో పెద్దపులి మరణాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఫారెస్ట్ లో జరుగుతున్న సంఘట నలపై అటవీ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇటీవల పెద్దపులి నల్లమల్ల అడవిలో మరణించిన సంఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులతో సీరియస్ అయ్యారు. దీనిపై విచారణ కమిటీని కూడా వేశారు. బుధవారం స్వాధీనం చేసుకున్న 6 పులి గోర్లు ఎక్కడి నుంచి వచ్చాయి వాటిని ఎవరికి విక్రయించేందుకు తీసుకెళ్తున్నారా?..ఈ ఘటన వెనుక వన్యప్రాణుల అక్రమ వేట లేదా అక్రమ రవాణా ముఠాల హస్తం ఉందా మరెవరైనా ఇందులో భాగ స్వాములుగా ఉన్నారా?.. అనే అంశాలపై కూలంకషంగా దర్యాప్తు జరుగుతోందని తెలిపారు.

ప్రయివేట్ ఆయుష్ ఆస్పత్రుల నిర్వహణపై
తొలిసారిగా నిబంధనలు

● చిన్న క్లినిక్ నుంచి పెద్దాసుపత్రుల వరకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి ● నిబంధనలు పాటించకుంటే జరిమానాలు ● అనివార్యమైతే గుర్తింపు రద్దు కూడా.. ● కొత్త ముసాయిదాపై మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్ష

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో ఆయుర్వేదం, హోమియోపతి, యునానీ, సిద్ధ, యోగా-ప్రకృతి వైద్య సేవలు అందిస్తున్న ప్రైవేట్ క్లినిక్‌లు, పాలీక్లినిక్‌లు, నర్సింగ్ హోమ్‌లు, ఆసుపత్రులు, వైద్య నిర్ధారణ కేంద్రాల నిర్వహణకు ప్రభుత్వం కట్టుదిట్టమైన నిబంధనలు తీసుకురాబోతుంది. చిన్న క్లినిక్ నుంచి 200 పడకలకు పైబడిన ఆసుపత్రి వరకు ప్రతి ఆయుష్ ప్రైవేట్ వైద్య సంస్థ నమోదు చేసుకోవడాన్ని తప్పనిసరి చేయనుంది. అర్హత లేని వ్యక్తుల నిర్వహించే నకిలీ వైద్య కేంద్రాలకు అడ్డుకట్ట వేయడంతోపాటు రోగులకు నాణ్యమైన, సురక్షితమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ నూతన ముసాయిదా నిబంధనలను రూపొందించారు. వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆయుష్ అధికారులతో లోతుగా చర్చించారు. ఈ మేరకు అధికారులు ముసాయిదాపై ప్రజలు, ఆయుష్ వైద్య రంగానికి చెందిన నిపుణులు, మేధావుల నుంచి అభిప్రాయాలు, సలహాలు, సూచనలు స్వీకరించేందుకు బుధవారం చర్యలు చేపట్టారు. వీటిని పరిశీలించిన అనంతరమే కొత్త నిబంధనలు జారీ చేస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

ఆయుష్ వైద్యానికి చట్టబద్ధత

ఇప్పటివరకు అల్లోపతి ప్రైవేట్ వైద్య సంస్థలకు మాత్రమే వర్తిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం-2002ను ప్రభుత్వం సవరించింది. చట్టం నంబరు 18/???026 ద్వారా ఆయుష్ వైద్య విధానాలను కూడా దీని పరిధిలోకి తెస్తూ ఏప్రిల్ 10న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని అమలుకు ఆంధ్రప్రదేశ్ ఆయుష్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (రిజిస్ట్రేషన్, రెగ్యులేషన్) రూల్స్-2026 పేరుతో ముసాయిదా నిబంధనలను సిద్ధం చేసింది. కేరళ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, రాజస్థాన్ తదితర పొరుగు రాష్ట్రాల్లో అమలవుతున్న నిబంధనలతో పాటు మిషన్ ఆయుష్ మార్గదర్శకాలను అధికారులు క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. ఆయుర్వేదం, హోమియోపతి, యునానీ, సిద్ధ, యోగా-ప్రకృతి వైద్య సాంకేతిక నిపుణులు, వైద్యులు, ఇతర భాగస్వాములతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేశారు. రెండు నెలల పాటు సుదీర్ఘంగా నిర్వహించిన కసరత్తు అనంతరం ఈ ముసాయిదాకు తుదిరూపం ఇచ్చారు.

ముసాయిదా ముఖ్యాంశాలు:

1. అనుమతుల స్థాయిని బట్టి 7 రకాలుగా వర్గీకరణ, రిజిస్ట్రేషన్లు 2. రాష్ట్రం లోని అన్ని ఆయుర్వేదం, హోమియోపతి, యునానీ, సిద్ధ, యోగా-ప్రకృతి వైద్య క్లినిక్‌లు, పాలీక్లినిక్‌లు, నర్సింగ్ హోమ్‌లు, ఆసుపత్రులు, వైద్య నిర్ధారణ కేంద్రాలు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి. 2. వైద్య సంస్థలు అందిస్తున్న సేవలు, పడకల సామర్థ్యం ఆధారంగా ఏడు విభాగాలుగా వర్గీకరించారు. సింగిల్ డాక్టర్ క్లినిక్‌లు, పాలీక్లినిక్‌లు, 20 పడకలలోపు ఆసుపత్రులు, 21 నుంచి 50 పడకలు, 51 నుంచి 100 పడకలు, 101 నుంచి 200 పడకలు, 200 పడకలకు పైబడిన ఆసుపత్రులు ఈ కేటగిరీల పరిధిలోకి వస్తాయి. ఒకే సంస్థలో ఒకటి కంటే ఎక్కువ రకాల వైద్య సేవలు అందిస్తుంటే ప్రతి కేటగిరీ కింద విడిగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు... 10 రోజుల్లో తనిఖీలు అన్ని దరఖాస్తులను క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారానే సమర్పించాలి. దరఖాస్తు చేసిన వెంటనే 90 రోజుల పాటు చెల్లు బాటయ్యే తాత్కాలిక నమోదు ధ్రువపత్రాన్ని జారీ చేస్తారు. దరఖాస్తు అందిన పది రోజుల్లోపు ఇద్దరు వైద్య నిపుణులతో కూడిన బృందం సంబంధిత వైద్య సంస్థను తనిఖీ చేస్తుంది. ఆసుపత్రి భవనం, వైద్య పరికరాలు, వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, ఫార్మసీ, ప్రయోగ శాల, రోగుల రికార్డులు, పారిశుద్ధ్యం, బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ, అత్యవసర వైద్య పరికరాలు తదితర అంశాలను పరిశీలిస్తారు. నిర్దేశించిన ప్రమాణాలన్నీ పాటించినట్లు తేలితే ఐదేళ్ల పాటు చెల్లుబాటయ్యే శాశ్వత నమోదు ధ్రువపత్రాన్ని మంజూరు చేస్తారు. ఈ ధ్రువపత్రాన్ని ఆసుపత్రి లేదా క్లినిక్ రిసెప్షన్ వద్ద రోగులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలి. శాశ్వత నమోదు గడువు ముగియడానికి మూడు నెలల ముందే పునరుద్ధరణకు దరఖాస్తు చేసుకోవాలి. పునరుద్ధరణ దరఖాస్తుపై మూడు నెలల్లో అధికారులు నిర్ణయం తీసు కోకపోతే అది ఆటోమేటిగ్గా పునరుద్ధరణ జరిగేలా ముసాయిదాలో ప్రతిపాదించారు.

తనిఖీల్లో లోపాలు గుర్తిస్తే ఏడు రోజుల్లో సంబంధిత సంస్థకు సమాచారం ఇస్తారు. వాటిని సరిచేసుకునేందుకు రెండు నెలల గడువు కల్పిస్తారు. నిర్ణీత సమయంలో లోపాలను సరిచేయకపోతే నమోదు రుసుములో 50 శాతం జరిమానా విధించి మరో నెల అవకాశం ఇస్తారు. అప్పటికీ ప్రమాణాలు పాటించకపోతే తాత్కాలిక నమోదును రద్దు చేస్తారు. నిబంధనలు ఉల్లంఘించినా, అర్హత లేని వ్యక్తులతో వైద్య సేవలు అందించినా, ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చి అవి రుజువైనా నమోదు ధ్రువపత్రాన్ని తాత్కాలికంగా నిలిపివేయడం లేదా పూర్తిగా రద్దు చేసే అధికారం నమోదు అధికారికి ఉంటుంది.

వెబ్‌సైట్‌లో ముసాయిదా..

సలహాలు, సూచనలకు కోసం ముసాయిదాను ఆయుష్ శాఖ అధికారిక వెబ్‌సైట్ ayush.ap.gov.in లో బుధవారం నుంచి అందుబాటులో ఉంచారు. commrcapayush@ap.gov.in ద్వారా కూడా ప్రజలు, ఆయుష్ వైద్యులు, ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు, వైద్య సంఘాలు, నిపుణులు రెండు వారాల్లో తమ విలువైన సలహాలు, సూచనలు, అభ్యంతరాలను వెబ్‌సైట్‌లోని ప్రత్యేక లింక్ ద్వారా తెలియజేయాలని ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ వెల్లడించారు.

అగ్రిగోల్డ్ బాధితులకు
చివరి పైసా దక్కే వరకు పోరాటం

● 11 ప్రధాన డిమాండ్లతో మంత్రివర్గ ఉపసంఘానికి వినతిపత్రం ● హాయ్‌ల్యాండ్, యరాడ ప్రాజెక్టులను ప్రభుత్వమే కొనాలి ● ముప్పాళ్ల నాగేశ్వరరావు డిమాండ్

అమరావతి, ఆంధ్రప్రభ: ఏళ్ల తరబడి న్యాయం కోసం ఎదురుచూస్తున్న అగ్రిగోల్డ్ బాధితులకు చివరి పైసా అందే వరకు అండగా ఉంటామని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. బాధితుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఆగస్టు 16న ప్రత్యేక కోర్టు ప్రారంభం కానుండటం ఆశాజనక పరిణామమన్నారు. ఆమేరకు బుధవారం మంత్రులు అనిత, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ వేలానికి సిద్ధంగా ఉన్న సుమారు 6,500 ఎకరాల భూములను ఒకే బ్లాక్‌గా కాకుండా 2, 5, 10 ఎకరాల చిన్న బిట్లుగా విభజించి వేలం వేయాలని కోరారు. దీంతో ఎక్కువ మంది కొనుగోలుదారులు ముందుకొచ్చి ఆస్తులకు గరిష్ఠ ధర లభిస్తుందని, తద్వారా బాధితులకు ఎక్కువ మొత్తంలో పరిహారం చెల్లించే అవకాశం ఉంటుందని తెలిపారు.అగ్రిగోల్డ్ యాజమాన్యం బినామీ పేర్లతో దాచిన ఆస్తులను గుర్తించి స్వాధీనం చేసుకోవాలని, హైదరాబాద్, తిరుపతి, కడపతోపాటు ఇతర రాష్ట్రాల్లో అక్రమంగా విక్రయించిన ఇళ్లు, స్థలాలను సీజ్ చేసి రికవరీ చేయాలని కోరారు.హాయ్‌ల్యాండ్, యరాడ టూరిజం ప్రాజెక్టులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. అగ్రిగోల్డ్ బాధితుల తరఫున గత 12 ఏళ్లుగా పోరాడుతున్న సంస్థకు సహకరిస్తున్న కుటుంబరావు సేవలను ముప్పాళ్ల ప్రశంసించారు. అగ్రిగోల్డ్ బాధితులకు ఆరు నెలల్లోనే డబ్బులు చెల్లిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వేగంగా చర్యలు చేపడుతోందని కొనియాడారు. ప్రభుత్వ చర్యల వేగాన్ని చూస్తుంటే ఆరు నెలల గడువు కంటే ముందే.. రానున్న 2 నుంచి 4 నెలల్లోనే ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. బాధితులకు చివరి పైసా అందే వరకు అసోసియేషన్ అండగా నిలిచి పోరాడుతుందని స్పష్టం చేశారు.

ఆయుష్ శాఖలో వేధింపులు

● ముఖ్యమంత్రికి మహిళా అధికారి ఫిర్యాదు ● పరిపాలనా జోక్యం, లైంగిక వేధింపుల ఆరోపణలు ● ఉన్నతస్థాయి స్వతంత్ర విచారణకు వినతి

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్ర ఆయుష్ శాఖలో తనకు పరిపాలనా వేధింపులు, లైంగిక వేధింపులు, అధికార దుర్వినియోగం జరుగుతున్నాయని ఆరోపిస్తూ బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ ఇన్‌స్పెక్టర్ డాక్టర్ డి. ఝాన్సీ లక్ష్మి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ మేరకు వినతి పత్రాన్ని బుధవారం సచివాలయంలో మీడియాకు అందజేశారు. తన ఫిర్యాదులపై ఆయుష్ శాఖకు సంబంధం లేని సీనియర్ అధికారితో ఉన్నతస్థాయి స్వతంత్ర విచారణ కమిటీని ఏర్పాటు చేసి నిష్పాక్షిక దర్యాప్తు చేపట్టాలని కోరారు. 1998 నుంచి ఆయుష్ శాఖలో సేవలందిస్తున్న తాను పదోన్నతి అనంతరం బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటికీ, అదనపు డైరెక్టర్ డాక్టర్ శేఖర్, డిప్యూటీ డైరెక్టర్ ధనుంజయరావు నుంచి నిరంతర వేధింపులు ఎదుర్కొంటున్నానని వినతిపత్రంలో పేర్కొన్నారు. బోర్డు పనితీరులో అనవసర జోక్యం చేసుకుంటూ ఫైళ్లు నిలిపివేయడం, పరిపాలనా నిర్ణయాలకు ఆటంకం కల్పించడం, ఎన్నికలు నిర్వహించకుండా బోర్డు కార్యకలాపాలను దెబ్బ తీయడం వంటి చర్యలు జరుగుతున్నాయని ఆరోపించారు. డైరెక్టర్ (ఎఫ్ఏసీ)గా గోపాలకృష్ణ రోణంకి బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా తనపై వ్యక్తిగత ఒత్తిళ్లు, అనుచిత ప్రవర్తన కొనసాగిందని, వాటిని వ్యతిరేకించడంతో ప్రతీకార చర్యలకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన ఆధీనంలో లేని ఉద్యోగులతో తనపై ఫిర్యాదులు చేయించారని కూడా ఆరోపించారు.

అమరావతిలో ముగిసిన ప్రపంచ బ్యాంక్ బృందం పర్యటన

అమరావతి, ఆంధ్రప్రభ ప్రతినిధి: రాజధాని అమరావతిలో ప్రపంచ బ్యాంక్(డబ్ల్యూబీ) ఆసియా అభివృద్ధి బ్యాంక్(ఏడీబీ) బృందం పర్యటన ముగిసింది. బుధవారం సీఆర్డీఏ కేంద్ర కార్యాలయంలో ముఖ్య అధికారులతో ప్రతినిధి బృందం సమావేశాలు నిర్వహించారు. సీఆర్డీఏ అదనపు కమిషనర్ జీ సూర్యసాయి ప్రవీణ్ చంద్, సోషల్ డెవలప్‌మెంట్, స్ట్రాటజీ విభాగ ముఖ్య అధికారులతో బృందం సమావేశమైంది. రాజధాని అమరావతి నగర పరిధిలో సామాజిక, పర్యావరణ అంశాలకు సంబంధించి గురించి అమలవుతున్న కార్యాచరణపై చర్చించి పలు సూచనలు తెలియజేసింది. రాజధాని అమరావతి నగర నిర్మాణ ప్రాజెక్టుకు సంబంధించి ప్రస్తుత (ప్రిలిమినరీ ప్రాజెక్టు రిపోర్ట్) స్థితిగతులు, సంబంధిత అంశాల గురించి చర్చించింది.

పాఠశాలల్లో 1000 ఆధార్ క్యాంపులు

● సెప్టెంబరు 30లోగా మార్పులు, చేర్పులు చేయించుకోవాలి
● అక్టోబరు నుంచి ఉచిత సేవలు బంద్

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్ర వ్యాప్తంగా ఆధార్‌లో మార్పులు, చేర్పుల కోసం ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నట్లు స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు శాఖ డైరెక్టర్ ఎం. శివప్రసాద్ తెలిపారు. ఎస్‌జీఎస్‌డబ్ల్యు కార్యాలయాల సిబ్బంది ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1000 క్యాంపులను పలు పాఠశాలల్లో నిర్వహించి విద్యార్థుల ఆధార్ డేటాను అప్‌డేట్ చేస్తున్నామని ఆయన వివరించారు. ఈ సేవలన్నీ ఉచితంగానే లభిస్తాయని సెప్టెంబరు 30లోగా ప్రజలు వీటిని వినియోగించుకోవాలన్నారు. ఆ తర్వాత అందించే సేవలకు ప్రభుత్వం ప్రత్యేక రుసుం వసూలు చేయనుందని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు వారి ఆధార్‌లో పేరు మార్పు, జనన తేదీ, అడ్రస్ మార్పు ఇలా పలు వివరాలను మార్పు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా పాఠశాలల్లో నిర్వహించే ఉచిత ఆధార్ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని శివప్రసాద్ కోరారు.

ఏపీటీడీసీ ఆధ్వర్యంలో ఒకరోజు టూర్

● విజయవాడ నుండి వాడపల్లి వరకు యాత్ర
● ఏపీటీడీసీ జనరల్ (ట్రాన్స్‌పోర్ట్, మార్కెటింగ్) మేనేజర్ వెల్లడి

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) ఆధ్వర్యంలో ఈనెల 8న విజయవాడ నుండి వాడపల్లి వరకు ఒకరోజు ప్రత్యేక టూర్‌ను ఏర్పాటు చేసినట్లు ఏపీటీడీసీ జనరల్ మేనేజర్ (ట్రాన్స్‌పోర్ట్, మార్కెటింగ్) టి.ఎస్.వి. నారాయణ ప్రకటించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భక్తులు, పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యాత్రను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సౌకర్యవంతమైన రవాణా, ఆహార వసతులతో ఈ టూర్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రణాళికాబద్ధమైన తీర్థయాత్రను పర్యాటకులకు అందించాలనే లక్ష్యంతో ఈ ప్యాకేజీ రూపకల్పన చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈనెల 8న ఉదయం 6 గంటలకు విజయవాడలోని సెంట్రల్ రిజర్వేషన్ ఆఫీస్ వద్ద ప్రారంభమయ్యే యాత్ర తిరిగి సాయంత్రం 7 గంటలకు విజయవాడ చేరుకుంటుందన్నారు. ప్యాకేజీ ధర పెద్దలకు రూ. 1,160, పిల్లలకు రూ.1,000గా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ధరలోనే సౌకర్యవంతమైన బస్సు రవాణా ఛార్జీలతో పాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన వసతి కల్పిస్తున్నట్లు చెప్పారు. అయితే ఆలయ దర్శనం టికెట్ ఛార్జీలను పర్యాటకులే భరించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక యాత్రను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆన్‌లైన్‌లో గానీ, లేదా విజయవాడ బందర్ రోడ్, లెమన్ ట్రీ హోటల్ పక్కన ఉన్న సెంట్రల్ రిజర్వేషన్ ఆఫీస్ వద్ద నేరుగా సంప్రదించి సీట్లను ముందుగానే రిజర్వు చేసుకోవచ్చని ఆయన వివరించారు. ఇతర వివరాలకు సంప్రదించాలని నారాయణ వెల్లడించారు.

జాహ్నవి కుటుంబానికి రూ.262 కోట్ల పరిహారం

● యాక్సిడెంట్ కేసులో పోలీసు అధికారి వివక్ష
● మూడేండ్లుగా పోరాటం చేసిన బాధిత కుటుంబం
● సియాటెల్ నగరపాలక సంస్థతో చరిత్రాత్మక సెటిల్మెంట్

కర్నూలు, ఆంధ్రప్రభ బ్యూరో: కర్నూలు జిల్లా కౌతాళం మండలం హళ్వి గ్రామానికి చెందిన తెలుగు యువతి కందుల జాహ్నవి మృతి కేసులో అమెరికాలో సంచలనాత్మక పరిణామం చోటుచేసుకుంది. 2023 జనవరి 23న అమెరికాలోని సియాటిల్ నగరంలో పోలీసు వాహనం ఢీకొని మృతిచెందిన జాహ్నవి కుటుంబానికి 29 మిలియన్ డాలర్లు (సుమారు రూ.262 కోట్లు) పరిహారం చెల్లించేందుకు సియాటిల్ నగర పాలక సంస్థ అంగీకరించింది. అమెరికాలో పోలీసు నిర్లక్ష్యానికి సంబంధించిన కేసుల్లో అత్యంత భారీ సెటిల్మెంట్‌లలో ఇది ఒకటిగా నిలిచింది. ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లిన జాహ్నవి భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న కుటుంబానికి ఈ ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. అత్యవసర కాల్‌కు స్పందిస్తూ వెళ్తున్న పోలీసు వాహనం అధిక వేగంతో ప్రయాణిస్తూ జాహ్నవిని ఢీకొనడంతో ప్రాణాలు కోల్పోయింది. ఘటన అనంతరం వెలుగులోకి వచ్చిన పోలీసు అధికారుల వివక్ష పూరిత వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా ఆగ్రహానికి దారితీశాయి. ఆ ఘటనలో పాల్గొన్న పోలీస్ ఆఫీసర్ డానియల్ ఆడెరర్ తన బాడీ కెమెరా ఆన్‌లో ఉన్న విషయం మరిచి బాధితురాలి యువతి మృతిపై హేళనగా మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు ఆమె జీవితానికి పరిమిత విలువ మాత్రమే ఉందని అవమానిస్తూ తేలికగా తీసిపారేస్తూ మాట్లాడారు. అనంతరం జరిగిన విచారణలో అతను ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించినట్లు తేలడంతో ఉద్యోగం నుంచి తొలగించారు. బాధిత కుటుంబం సాగించిన న్యాయపోరాటం ఫలితంగా భారీ పరిహారం లభించింది. ఈ కేసు విదేశాల్లో భారతీయ విద్యార్థుల భద్రత, ప్రభుత్వాల బాధ్యత, మానవ ప్రాణాల విలువపై అంతర్జాతీయ స్థాయిలో చర్చకు దారితీసింది.

తెలుగు, సంస్కృత భాషల అభివృద్ధికి కృషి

● ఆర్.డి.విల్సన్ శరత్ చంద్ర వెల్లడి

న్యూ ఢిల్లీ, ఆంధ్రప్రభ బ్యూరో: తెలుగు మరియు సంస్కృత భాష అభివృద్ధికి నిధులు ఇస్తామని ఢిల్లీలోని భారతీయ భాషా సమితి, సంస్కృత సెంట్రల్ యూనివర్సిటీ హామీ ఇచ్చాయని ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడమీ అధ్యక్షులు ఆర్. డి. విల్సన్ శరత్ చంద్ర తెలిపారు. వివిధ సంస్థలను గత మూడు రోజులు గా కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. భారతీయ భాషా సమితి దేశం లోని అన్ని భాషల అభివృద్ధి కోసం పని చేస్తుంది అన్నారు. ఇందులో భాగంగా భాషా అభివృద్ధికి.. వివిధ భాషల్లోని పారిభాషిక పదాల సమాహారం వెలికి తీసేందుకు సహకరిస్తామని చెప్పినట్లుగా వెల్లడించారు. ఈ ప్రక్రియ వేగవంతం కావడానికి ఆంధ్రప్రదేశ్ లోని తెలుగు అకాడమీకి కూడా సహకరిస్తామని హామీ ఇచ్చారని విల్సన్ తెలియజేశారు.

వైసీపీ అనంతబాబుకు ఎదురుదెబ్బ

● రెండోసారి బెయిల్ పిటిషన్ డిస్మిస్

అమరావతి, ఆంధ్రప్రభ: వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు మరోసారి ఎదురు దెబ్బ తగిలింది. డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో సాక్షులను బెదిరించిన కేసులో బెయిల్ మంజూరు చేసేందుకు రాజమండ్రి కోర్టు నిరాకరించింది. ఈమేరకు రెండోసారి ఆయన బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో సాక్షులను ప్రలోభాలకు గురి చేశారన్న ఆరోపణలపై కేసు నమోదు చేసిన పోలీసులు అనంతబాబును అరెస్ట్ చేయడంతోపాటు హత్య కేసులో సుప్రీంకోర్టు ఆయనకు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ రెండు కేసుల్లోనూ అనంతబాబు ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో జుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. కాగా సాక్షుల ప్రలోభం కేసులో బెయిల్ మంజూరు చేయాలని దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ప్రభుత్వం నియమించిన స్పెషల్ పీపీ ముప్పాళ్ల సుబ్బారావు వినిపించారు. నిందితుడికి నేర చరిత్ర ఉన్నందున బెయిల్ ఇవ్వరాదన్న వాదనలతో ఏకీభవించిన కోర్టు పిటిషన్ డిస్మిస్ చేసింది.

నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

● గడువులోగా పీఎం సూర్యఘర్ పనులు పూర్తిచేయండి ● 1912 కాల్ సెంటర్ సేవలపై అవగాహన కల్పించండి ● ఇంజనీర్లు, అధికారులకు ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి దిశా నిర్దేశం

అమరావతి, ఆంధ్రప్రభ : వినియోగదారులకు నిరంతరాయ నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి ఇంజనీర్లు, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. డిస్కం పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, ఆర్డీఎస్ఎస్ పనులు, పీఎం సూర్యఘర్ తదితర అంశాలపై ఆయన జిల్లాల ఎస్ఈలు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సీజీఎంలు, జనరల్ మేనేజర్లు, ఇతర ఉన్నతాధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లారెడ్డి మాట్లాడుతూ... ప్రతి అధికారి తన పరిధిలోని పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నిర్దేశిత గడువులో పూర్తి చేయాలన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ప్రమాదాలు జరగ కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లను క్రమం తప్పకుండా తనిఖీ చేసి లోపాలను సరిదిద్దాలని సూచించారు. ఇటీవల చోటుచేసుకున్న విద్యుత్ ప్రమాదాల నేపథ్యంలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద రక్షణ కంచెలు, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయరాదని, ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా పనిచేయాలని సూచించారు. పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజనను పనులను నిర్దేశిత గడువులోగా పూర్తిచేసేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం సూర్యఘర్ పథకంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. జిల్లాల్లో నత్తనడకన పనులు జరుగుతున్న తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికే వినియోగదారుల నుంచి అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. 1912 కాల్ సెంటర్ సేవలపై ప్రజల్లో అవగాహన పెంచాలని, ఈ కాల్ సెంటర్ ద్వారా అందే ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తిచేసేందుకు తదితర అంశాలను అధికారులు సమన్వయంతో పూర్తిచేయాలని కోరారు.